الْمُدَّثِّرُ. قُمْ فَأَنْذِرْ وَرَبَّكَ فَكَبِّرْ. وَثِيَابَكَ فَطَهِّرْ. وَالرُّجْزَ فَاهْجُرْ؛ ٧٤: ١-٥]. وَذَلِكَ قَبْلَ أَنْ تُفْرَضَ الصَّلَاةُ. مُتَّفَقٌ عَلَيْهِ.

5851. (15) [3/1627-ఏకీభవితం]

యహ్‌యా బిన్ అబీ కసీ'ర్ (ర) కథనం: నేను అబూ సలమహ్, 'అబ్దు'ర్రహ్మాన్‌ను ఖుర్‌ఆన్‌లో ఏ భాగం అన్నిటి కంటే ముందు అవతరింపజేయబడిందని అడిగాను. దానికి అతను '*యా అయ్యుహల్ ముద్దస్సిర్* (**74**)' అని అన్నారు. నేను, ''కాని అందరూ ముందు, '*ఇఖ్‌రా బిస్మి కరబ్బిక* (**96**)' అని అంటు న్నారు,'' అని అన్నాను. దానికి అబూ సలమహ్, దీన్ని గురించి నేను జాబిర్ (ర)ను అడిగాను. ఇంకా అతనితో నీవన్నట్టే నేనన్నాను. దానికి జాబిర్ (ర), ''ప్రవక్త (స) మాకు చెప్పిందే నేను నీకు చెబు తున్నాను,'' అని అన్నారు. ప్రవక్త (స), ''నేను 'హిరా గుహలో నెల రోజుల వరకు ఏకాంతంగా ఉన్నాను. నా గడువు పూర్తవగానే, నేను కొండపై నుండి దిగాను. నన్ను పిలవటంజరిగింది. నేను కుడిప్రక్క చూచాను, కాని ఎవరూ కనిపించ లేదు. ఇంకా నేను ఎడమ ప్రక్క చూచాను. అటు కూడా ఎవరూ కనబడలేదు. వెనుక చూచాను. అటు కూడా ఎవరూ లేరు. నేను తల ఎత్తి చూస్తే ఒక దైవదూత కనపడ్డాడు. నేనతన్ని చూచి భయపడ్డాను. ఆ తరువాత నేను 'ఖదీజహ్ వద్దకు వచ్చి, 'దుప్పటి కప్పండి,' అని అన్నాను. నాకు దుప్పటి కప్పడం జరిగింది. ఇంకా నాపై చన్నీరు పోయటం జరిగింది. ఆ తరువాత ఈ ఆయతు అవతరింపజేయబడింది, '' ఓ దుప్పటిలో చుట్టుకున్న వాడా! లే! ఇక హెచ్చరించు! మరియు నీ ప్రభువు గొప్పతనాన్ని (ఘనతను) కొనియాడు (చాటి చెప్పు)! మరియు నీ వస్త్రాలను పరిశుభ్రంగా ఉంచుకో! మరియు మాలిన్యానికి దూరంగా ఉండు!''(ముద్దస్సిర్, **74:1-5**)'' అని అన్నారు. ఉల్లేఖన కర్త కథనం: దైవవాణి అవతరణ సంఘటన నమా'జు విధి కాక ముందుది.[22] (బు'ఖారీ, ముస్లిమ్)

22) వివరణ-5851: వాస్తవం ఏమిటంటే, అన్నిటికంటే ముందు అవతరించబడిన దైవవాణి ''*ఇఖ్‌రహ్ బిస్మి రబ్బి కల్లజీ* (**96:1-5**)' దీని తరువాత కొంతకాలం వరకు దైవవాణి అవతరించలేదు. మళ్ళీ దైవవాణి అవతరించడం ప్రారంభ మయింది. అప్పుడు అన్నిటి కంటే ముందు '*యా అయ్యు హల్ ముద్దస్సిర్* (**74**)' అవతరింపజేయబడింది. ఈ విధంగా ఇది మొదట అవతరింపజేయబడిందని భావించబడింది.

## ٥ - بَابُ عَلَامَاتِ النُّبُوَّةِ
## 5. దైవదౌత్య చిహ్నాలు

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٥٨٥٢ - [ ١ ] ( صحيح ) (١٦٢٩/٣)

عَنْ أَنَسٍ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَتَاهُ جِبْرَيْلُ وَهُوَ يَلْعَبُ مَعَ الْغِلْمَانِ فَأَخَذَهُ فَصَرَعَهُ فَشَقَّ عَنْ قَلْبِهِ فَاسْتَخْرَجَ مِنْهُ عَلَقَةً. فَقَالَ: هَذَا حَظُّ الشَّيْطَانِ مِنْكَ ثُمَّ غَسَلَهُ فِيْ طَسْتٍ مِنْ ذَهَبٍ بِمَاءِ زَمْزَمَ ثُمَّ لَأَمَهُ وَأَعَادَهُ فِيْ مَكَانِهِ وَجَاءَ الْغِلْمَانُ يَسْعَوْنَ إِلى أُمِّهِ يَعْنِيْ ظِئْرَهُ. فَقَالُوْا: إِنَّ مُحَمَّدًا قَدْ قُتِلَ فَاسْتَقْبَلُوْهُ وَهُوَ مُنْتَقِعُ اللَّوْنِ. قَالَ أَنَسٌ: فَكُنْتُ أَرى أَثَرَ الْمَخِيْطِ فِيْ صَدْرِهِ. رَوَاهُ مُسْلِمٌ.

5852. (1) [3/1629-దృఢం]

అనస్ (ర) కథనం: ఒకరోజు ప్రవక్త (స) పిల్లలతో ఆడు తున్నారు. ఇంతలో జిబ్రీల్ (అ) వచ్చారు. ప్రవక్త (స)ను పట్టుకున్నారు. వెల్లకిలా పడుకోబెట్టారు. ఆ తరువాత ఛాతీని చీల్చి గుండె నుండి చిక్కటి రక్తాన్ని తీసి, నీ శరీరంలోని షై'తాన్ భాగం అని చెప్పి, ప్రవక్త (స) హృద యాన్ని బంగారు పళ్ళెంలో 'జమ్'జమ్ నీటితో కడిగి, మళ్ళీ గుండెను దాని స్థానంలో పెట్టి సరిచేసారు. ప్రవక్త (స)తో ఆడు కుంటున్న ఇతర పిల్లలు ఈ దృశ్యం చూచి భయపడి పరిగెత్తు కుంటూ వచ్చి పాలు పట్టే తల్లి హలీమహ్ తో, 'ము'హమ్మద్ ను చంపడం జరిగింది,' అని చెప్పారు. ప్రజలు అది విని పరిగెత్తుకుంటూ వచ్చారు. చూసే సరికి ప్రవక్త (స) ముఖం మారి ఉంది. అనస్ (ర), 'నేను ప్రవక్త (స) ఛాతీపైన కుట్టు చిహ్నాలు చూసేవాడిని,' అని అన్నారు. (ముస్లిమ్)

٥٨٥٣ - [ ٢ ] ( صحيح ) (١٦٢٩/٣)

وَعَنْ جَابِرِ بْنِ سَمُرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنِّيْ لَأَعْرِفُ حَجَرًا بِمَكَّةَ كَانَ يُسَلِّمُ عَلَيَّ قَبْلَ أَنْ أَبْعَثَ إِنِّيْ لَأَعْرِفُهُ الآنَ". رَوَاهُ مُسْلِمٌ.

5853. (2) [3/1629-దృఢం]

జాబిర్ బిన్ సమురహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''నేను ప్రవక్త కాకముందు మక్కహ్ లో

నాకు సలామ్ చేసే రాయిని నేను గుర్తుపట్టగలను. ఇప్పుడు కూడా నేను దాన్ని గుర్తు పట్టగలను." (ముస్లిమ్)

٥٨٥٤ - [ ٣ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٢٩/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: إِنَّ أَهْلَ مَكَّةَ سَأَلُوْا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَنْ يُرِيَهُمْ آيَةً فَأَرَاهُمُ الْقَمَرَ شِقَّتَيْنِ حَتَّى رَأَوْا حَرَاءً بَيْنَهُمَا. مُتَّفَقٌ عَلَيْهِ.

5854. (3) [3/1629-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: మక్కహ్ అవిశ్వాసులు ప్రవక్త (స)ను, 'ఒకవేళ నీవు ప్రవక్తవే అయితే ఏదైనా మహిమ చూపెట్టు,' అని అన్నారు. ప్రవక్త (స) తన చేతి సైగ ద్వారా చంద్రుణ్ణి రెండు ముక్కలుగా చేసి చూపెట్టారు. చివరికి అవిశ్వాసులు 'హిరా కొండను చంద్రుని రెండు ముక్కల మధ్య చూసారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٥٥ - [ ٤ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٢٩/٣)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: اِنْشَقَّ الْقَمَرُ عَلَى عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فِرْقَتَيْنِ: فِرْقَةٌ فَوْقَ الْجَبَلِ وَفِرْقَةٌ دُوْنَهُ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اِشْهَدُوْا". مُتَّفَقٌ عَلَيْهِ.

5855. (4) [3/1629-ఏకీభవితం]

ఇబ్నె మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) కాలంలో చంద్రుడు రెండు ముక్కలు అయ్యాడు. అంటే మధ్య నుండి రెండు ముక్కలు అయ్యాయి. ప్రవక్త (స) ఈ మహిమను చూపెట్టి, 'సాక్ష్యం ఇవ్వండి,' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٥٦ - [ ٥ ] ( صحيح ) (١٦٢٩/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ أَبُوْ جَهْلٍ: هَلْ يُعَفِّرُ مُحَمَّدٌ وَجْهَهُ بَيْنَ أَظْهُرِكُمْ؟ فَقِيْلَ: نَعَمْ. فَقَالَ: وَاللَّاتِ وَالْعُزَّى لَئِنْ رَأَيْتُهُ يَفْعَلُ ذَلِكَ لَأَطَأَنَّ عَلَى رَقَبَتِهِ. فَأَتَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم وَهُوَ يُصَلِّيْ - زَعَمَ لِيَطَأَ عَلَى رَقَبَتِهِ - فَمَا فَجَئَهُمْ مِنْهُ إِلَّا وَهُوَ يَنْكُصُ عَلَى عَقِبَيْهِ وَيَتَّقِيْ بِيَدَيْهِ فَقِيْلَ لَهُ مَالَكَ؟ فَقَالَ: إِنَّ بَيْنِيْ وَبَيْنَهُ لَخَنْدَقًا مِنْ نَارٍ وَهَوْلًا وَأَجْنِحَةً. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَوْ دَنَا مِنِّيْ لَاخْتَطَفَتْهُ الْمَلَائِكَةُ عُضْوًا عُضْوًا". رَوَاهُ مُسْلِمٌ

5856. (5) [3/1629-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: అబూ జహల్ ప్రజలతో, 'ము'హమ్మద్ మీ ముందు తన ముఖాన్ని మట్టిలో కలుపు తున్నాడా?' అంటే 'నమా'జులు, సజ్దాలు చేస్తున్నాడా?' అని అడిగాడు. దానికి ప్రజలు, 'అవును,' అని అన్నారు. అప్పుడు అబూ జహల్, 'లాత్ మరియు 'ఉ'జ్జాల సాక్షి! ఒకవేళ అలా చేస్తూ నా కంట పడితే, నలిపివేస్తాను,' అని పలికి, ఆ ఉద్దేశ్యంతోనే ప్రవక్త (స) వద్దకు వచ్చాడు. అప్పుడు ప్రవక్త (స) నమా'జు చదువుతున్నారు. వాడు ప్రవక్త (స) మెడపై కాళ్ళు పెడదామని ముందుకు వెళ్ళి, కాలు ఎత్తి వెంటనే వెనక్కు తగ్గి తన్ను తాను రక్షించుకోసాగాడు. 'నీ కేమయింది,' అని ప్రజలు అడిగారు. దానికి వాడు, 'నాకు ముహమ్మద్‌కు మధ్య అగ్ని కందకం ఉంది. అది చాలా భయంకరమైన దృశ్యం ఇంకా దైవదూతల రెక్కలు ఉన్నాయి,' అని అన్నాడు. ప్రవక్త (స) దీన్ని గురించి, 'ఒకవేళ అబూ జహల్ నా దగ్గరకు వస్తే, దైవదూతలు వాడి శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసేవారు,' అని అన్నారు. (ముస్లిమ్)

٥٨٥٧ - [ ٦ ] ( صحيح ) (١٦٣٠/٣)

وَعَنْ عَدِيِّ بْنِ حَاتِمٍ قَالَ: بَيْنَا أَنَا عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم إِذَا أَتَاهُ رَجُلٌ فَشَكَا إِلَيْهِ الْفَاقَةَ ثُمَّ أَتَاهُ الْآخَرُ فَشَكَا إِلَيْهِ قَطْعَ السَّبِيْلِ. فَقَالَ: "يَا عَدِيُّ هَلْ رَأَيْتَ الْحِيْرَةَ؟ فَإِنْ طَالَتْ بِكَ حَيَاةٌ فَلَتَرَيَنَّ الظَّعِيْنَةَ تَرْتَحِلُ مِنَ الْحِيْرَةِ حَتَّى تَطُوْفَ بِالْكَعْبَةِ لَا تَخَافُ أَحَدًا إِلَّا اللهَ وَلَئِنْ طَالَتْ بِكَ حَيَاةٌ لَتُفْتَحَنَّ كُنُوْزُ كِسْرَى وَلَئِنْ طَالَتْ بِكَ حَيَاةٌ لَتَرَيَنَّ الرَّجُلَ يُخْرِجُ مِلْءَ كَفِّهِ مِنْ ذَهَبٍ أَوْ فِضَّةٍ يَطْلُبُ مَنْ يَقْبَلُهُ. فَلَا يَجِدُ أَحَدًا يَقْبَلُهُ مِنْهُ وَلَيَلْقَيَنَّ اللهَ أَحَدُكُمْ يَوْمَ يَلْقَاهُ وَلَيْسَ بَيْنَهُ وَبَيْنَهُ تَرْجُمَانٌ يُتَرْجِمُ لَهُ فَلَيَقُوْلَنَّ: أَلَمْ أَبْعَثْ إِلَيْكَ رَسُوْلًا فَيُبَلِّغَكَ؟ فَيَقُوْلُ: بَلَى. فَيَقُوْلُ: أَلَمْ أُعْطِكَ مَالًا وَأُفَضِّلْ عَلَيْكَ؟ فَيَقُوْلُ: بَلَى. فَيَنْظُرُ عَنْ يَمِيْنِهِ فَلَا يَرَى إِلَّا جَهَنَّمَ وَيَنْظُرُ عَنْ يَسَارِهِ فَلَا يَرَى إِلَّا جَهَنَّمَ اتَّقُوْا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ فَمَنْ لَمْ يَجِدْ فَبِكَلِمَةٍ طَيِّبَةٍ". قَالَ عَدِيٌّ: فَرَأَيْتُ الظَّعِيْنَةَ تَرْتَحِلُ مِنَ الْحِيْرَةِ حَتَّى تَطُوْفَ بِالْكَعْبَةِ لَا تَخَافُ إِلَّا اللهَ وَكُنْتُ فِيْمَنِ افْتَتَحَ كُنُوْزَ كِسْرَى بْنِ هُرْمُزَ وَلَئِنْ طَالَتْ بِكُمْ حَيَاةٌ لَتَرَوُنَّ مَا قَالَ النَّبِيُّ أَبُوْ الْقَاسِمِ صلى الله عليه وسلم: " يُخْرِجُ مِلْءَ كَفِّهِ". رَوَاهُ الْبُخَارِيُّ .

5857. (6) [3/1630-దృఢం]

'అదీ బిన్ 'హాతిమ్ (ర) కథనం: నేను ప్రవక్త (స) వద్ద ఉన్నాను. ఒక వ్యక్తి వచ్చి, తన దారిద్ర్యాన్ని గురించి చెప్పు కున్నాడు. ఆ తరువాత మరో వ్యక్తి వచ్చాడు,

దారి దోపిడీ గురించి ఫిర్యాదు చేశాడు. అప్పుడు ప్రవక్త (స), 'ఓ అదీ! నువ్వు 'హీరహ్ పట్టణం చూసావా? ఒకవేళ నీకు దీర్ఘాయుష్షు ఉంటే, నువ్వు తప్పకుండా ఒక స్త్రీ ఒంటరిగా ఒంటెపై 'హీరహ్ నుండి మక్కహ్ వెళ్ళి క'అబహ్ ప్రదక్షిణం చేస్తుంది. ఆమెకు అల్లాహ్(త) భయం తప్ప మరే భయం ఉండదు. ఇంకా నీకు దీర్ఘాయుష్షు ఉంటే కిస్రా నిధులు ముస్లిముల కోసం యుద్ధధనంగా తెరవటం జరుగుతుంది. ఇంకా ఒకవేళ నీకు దీర్ఘాయుష్షు ఉంటే, ఒక వ్యక్తి పిడికెడు బంగారం లేదా వెండి తీసుకొని దానం చేయడానికి బయలు దేరుతాడు, కాని తీసుకునే వాడెవడూ ఉండడు. ఇంకా నిస్సందేహంగా తీర్పుదినం నాడు మీలో ప్రతి ఒక్కరూ మధ్యవర్తి లేకుండా అల్లాహ్(త)ను కలుసుకుంటారు. ఆ తరువాత అల్లాహ్(త) అతన్ని, 'నేను నీ వద్దకు ప్రవక్తను పంపలేదా, నీకు ధర్మ విషయాలు తెలుపటానికి?' అని అంటాడు. దానికి ఆ వ్యక్తి, 'అవును,' అంటాడు. మళ్ళీ అల్లాహ్(త), 'నీకు నేను ధన సంపదలు ప్రసాదించలేదా, నీకు నేను ఉపకారం చేయలేదా?' అని అంటాడు. 'అవును,' అని అంటాడు. ఆ తరువాత ఆ వ్యక్తి తన కుడి వైపు చూస్తాడు, అతనికి నరకం కనబడుతుంది. ఎడమ వైపు చూస్తాడు, నరకమే కనబడుతుంది." ఆ తరువాత ప్రవక్త (స) ఇలా అన్నారు, 'ప్రజలారా! నరకాగ్ని నుండి మిమ్మల్ని మీరు కాపాడు కోండి. ఖర్జూరపు ఒక్క ముక్క ఇచ్చి అయినా సరే. ఎవరి దగ్గరైతే ఇదీ లేకపోతే అడిగే వాడితో మంచిగా మాట్లా డండి," అని అన్నారు.

'అదీ కథనం: ప్రవక్త (స) ప్రవచించినట్లు 'హీరహ్ నుండి మక్కహ్ వరకు స్త్రీ ఒంటరిగా ప్రయాణంచటం, ఆమె అల్లాహ్ (త) తప్ప మరెవరికీ భయపడక పోవటం చూసాను. ఇంకా కిస్రా నిధులను తెరచిన వారిలో నేను కూడా ఉన్నాను. అవి ముస్లిములకు లభించాయి. ఒకవేళ మీరు బ్రతికుంటే ప్రవక్త (స) భవిష్యవాణి నిజం కావటం చూస్తారు. అంటే ఒక వ్యక్తి బంగారు లేదా వెండి చేతుల్లో తీసుకొని బయలు దేరుతాడు. కాని తీసుకునేవాడెవడూ ఉండడు. (బు'ఖారీ)

٥٨٥٨ - [ ٧ ] ( صحيح ) (١٦٣٠/٣)

وَعَنْ خَبَّابِ بْنِ الْأَرَتِّ قَالَ: شَكَوْنَا إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم وَهُوَ مُتَوَسِّدٌ بُرْدَةً فِيْ ظِلِّ الْكَعْبَةِ وَقَدْ لَقِيْنَا مِنَ الْمُشْرِكِيْنَ شِدَّةً فَقُلْنَا: اَلَا تَدْعُو اللهَ فَقَعَدَ وَهُوَ مُحْمَرٌّ وَجْهُهُ وَقَالَ: "كَانَ الرَّجُلُ فِيمَنْ كَانَ قَبْلَكُمْ يُحْفَرُ لَهُ فِي الْأَرْضِ فَيُجْعَلُ فِيْهِ فَيُجَاءُ بِمِنْشَارٍ فَيُوْضَعُ فَوْقَ رَأْسِهِ فَيَشُقُّ بِاثْنَيْنِ فَمَا يَصُدُّهُ ذَلِكَ عَنْ دِيْنِهِ وَاللهِ لَيَتِمَّنَّ هَذَا الْأَمْرُ حَتَّى يَسِيْرَ الرَّاكِبُ مِنْ صَنْعَاءِ إِلَى حَضْرَمَوْتَ لَا يَخَافُ إِلَّا اللهَ أَوِ الذِّئْبَ عَلَى غَنَمِهِ وَلَكِنَّكُمْ تَسْتَعْجِلُوْنَ". رَوَاهُ الْبُخَارِيُّ.

5858. (7) [3/1630-దృఢం]

'ఖబ్బాబ్ బిన్ అర్త్ (ర) కథనం: ఒకరోజు మేము ప్రవక్త (స) క'అబహ్ నీడలో ఒక దుప్పటిని తలగడగా చేసుకొని విశ్రాంతి తీసుకుంటుండగా అవిశ్వాసుల గురించి ఫిర్యాదు చేస్తూ, 'అవిశ్వాసుల నుండి మనకు అనేక బాధలు కలిగాయి, మరి తమరు వారికి వ్యతిరేకంగా అల్లాహ్(త)ను ఎందుకు ప్రార్థించలేదు,' అని విన్నవించుకున్నాం. అది విన్న ప్రవక్త (స) లేచి కూర్చున్నారు, ముఖంలో ఆగ్రహం కనిపించింది. అప్పుడు ప్రవక్త (స), 'మీ పూర్వీకులను పాతిపెట్టి తలలను రంపాలతో కోసి రెండు ముక్కలు చేసేవారు. కాని ఈ భయంకరమైన శిక్ష వారిని వారి ధర్మం నుండి వేరుచేసేది కాదు. వారు తమ ధర్మంపై స్థిరంగా ఉండే వారు. ఇంకా ప్రజలు శరీరాలపై ఇనుప దువ్వెనలతో వారి మాంసాన్ని వలచటం జరిగేది. వారి మాంసం దుమ్ముల వరకు తెగి పడేది. ఇటువంటి భయంకరమైన శిక్షలు కూడా వారిని వారి ధర్మం నుండి దూరం చేసేది కాదు. అల్లాహ్ సాక్షి! ఈ ధర్మం పరిపూర్ణతకు చేరుకుంటుంది. చివరకు ఒక ప్రయాణీకుడు *'సన'ఆ'* నుండి *హ'దరమౌత్* వరకు ఒంటరిగా ప్రయాణం చేస్తాడు. అతడు అల్లాహ్(త)కు తప్ప మరెవరికీ భయపడడు. లేదా ఎవరూ తమ మేకల గురించి తోడేళ్ళకు భయపడరు. అయితే మీరు తొందర పడు తున్నారు. అంటే ఓర్పు సహనంతో మెలగటం లేదు,' అని అన్నారు. (బు'ఖారీ)

٥٨٥٩ - [ ٨ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٣١/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَدْخُلُ عَلَى أُمِّ حَرَامٍ بِنْتِ مِلْحَانَ وَكَانَتْ تَحْتَ عُبَادَةَ بْنِ الصَّامِتِ فَدَخَلَ عَلَيْهَا يَوْمًا فَأَطْعَمَتْهُ ثُمَّ جَلَسَتْ تَفْلِّيْ رَأْسَهُ فَنَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ثُمَّ اسْتَيْقَظَ وَهُوَ يَضْحَكُ قَالَتْ: فَقُلْتُ: مَا يُضْحِكُكَ

يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: " نَاسٌ مِنْ أُمَّتِيْ عُرِضُوْا عَلَيَّ غُزَاةً فِيْ سَبِيْلِ اللهِ يَرْكَبُوْنَ ثَبَجَ هَذَا الْبَحْرِ مُلُوْكًا عَلَى الأَسِرَّةِ أَوْ مِثْلَ الْمُلُوْكِ عَلَى الأَسِرَّةِ". فَقُلْتُ: يَا رَسُوْلَ اللهِ اُدْعُ اللهَ أَنْ يَجْعَلَنِيْ مِنْهُمْ فَدَعَا لَهَا ثُمَّ وَضَعَ رَأْسَهُ فَنَامَ ثُمَّ اسْتَيْقَظَ وَهُوَ يَضْحَكُ فَقُلْتُ: يَا رَسُوْلَ اللهِ مَا يُضْحِكُكَ؟ قَالَ: "نَاسٌ مِنْ أُمَّتِيْ عُرِضُوْا عَلَيَّ غُزَاةٌ فِيْ سَبِيْلِ اللهِ". كَمَا قَالَ فِي الْأُوْلِى. فَقُلْتُ: يَا رَسُوْلَ اللهِ أُدْعُ اللهَ أَنْ يَجْعَلَنِيْ مِنْهُمْ.قَالَ: "أَنْتَ مِنَ الْأَوَّلِيْنَ". فَرَكِبَتْ أُمُّ حَرَامٍ الْبَحْرَ فِيْ زَمَنِ مُعَاوِيَةَ فَصُرِعَتْ عَنْ دَابَّتِهَا حِيْنَ خَرَجَتْ مِنَ الْبَحْرِ فَهَلَكَتْ. مُتَّفَقٌ عَلَيْهِ.

5859. (8) [3/1631-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ఉమ్మె 'హరామ్ బిన్‌తె మిల్'హాన్ (ర) ఇంటికి వచ్చేవారు. ఉమ్మె 'హరామ్ 'ఉబాదహ్ బిన్ సా'మిత్ (ర) భార్య. అలవాటు ప్రకారం ఒక రోజు ఆమె ఇంటికి వెళ్ళారు. ఉమ్మె 'హరామ్ ప్రవక్త (స)కు భోజనం పెట్టారు. ఆ తరువాత తలలో పేళ్ళు చూడటానికి కూర్చుండిపోయారు. ప్రవక్‌త (స) నిద్ర పోయారు. ఆ తర్వాత ప్రవక్త (స) నవ్వుతూ లేచారు. ఉమ్మె 'హరామ్ ప్రవక్త (స)ను, 'ఎందుకు నవ్వు వచ్చింది,' అని అడిగారు. దానికి ప్రవక్త (స), 'నా అనుచరుల్లో ఒక బృందం దైవమార్గంలో జిహాద్ చేస్తూ చూపించబడింది. వాళ్ళు సముద్రంపై రాజుల్లా కూర్చున్నారు,' అని అన్నారు.

ఉమ్మె 'హరామ్ కథనం: అప్పుడు నేను, 'ఓ ప్రవక్తా! నేను కూడా వారిలో ఉండేటట్లు అల్లాహ్(త)ను ప్రార్థించండి,' అని అన్నాను. ప్రవక్త (స) ప్రార్థించారు. ఆ తరువాత ప్రవక్త (స) తలగడపై చేరబడి నిద్రపోయారు. కొంత సేపు తర్వాత మళ్ళీ నవ్వుతూ లేచారు. అప్పుడు నేను, 'ఓ ప్రవక్తా! నవ్వుకు కారణం ఏమిటి,' అని అన్నాను. దానికి ప్రవక్త (స) నా అనుచర సమాజంలోని కొందరు అల్లాహ్(త) మార్గంలో జిహాద్ చేస్తున్నారు. అంతకు ముందు చెప్పినట్టే చెప్పారు. అప్పుడు కూడా నేను, 'ఓ ప్రవక్తా! వారిలో నేను కూడా ఉండాలని ప్రార్థించండి,' అని అన్నాను. దానికి ప్రవక్త (స), 'నువ్వు మొదటి బృందంలో ఉన్నావు,' అని అన్నారు. ము'ఆవియహ్ కాలంలో ఉమ్మె 'హరామ్ సముద్ర ప్రయాణం చేసారు. సముద్రంపై నుండి దిగి వాహనంపై ఎక్కుతుండగా వాహనం పైనుండి క్రిందపడి మరణించారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٥٨٦٠ - [ ٩ ] ( صحيح ) (١٦٣١/٣)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: إِنَّ ضِمَادًا قَدِمَ مَكَّةَ وَكَانَ مِنْ أَزْدِ شَنُوْءَةَ وَكَانَ يَرْقِيْ مِنْ هَذَا الرِّيْحِ فَسَمِعَ سُفَهَاءَ أَهْلِ مَكَّةَ يَقُوْلُوْنَ: إِنَّ مُحَمَّدًا مَجْنُوْنٌ. فَقَالَ: لَوْ أَنِّيْ رَأَيْتُ هَذَا الرَّجُلَ لَعَلَّ اللهَ يَشْفِيْهِ عَلَى يَدِيْ. قَالَ: فَلَقِيَهُ. فَقَالَ: يَا مُحَمَّدُ إِنِّيْ اَرْقِيْ مِنْ هَذَا الرِّيْحِ فَهَلْ لَكَ؟ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ الْحَمْدَ لِلّٰهِ نَحْمَدُهُ وَنَسْتَعِيْنُهُ مَنْ يَهْدِهِ اللهُ فَلَا مُضِلَّ لَهُ وَمَنْ يُضْلِلْ فَلَا هَادِيَ لَهُ وَأَشْهَدُ أَنْ لَا إِلَهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ. أَمَّا بَعْدُ "فَقَالَ: أَعِدْ عَلَيَّ كَلِمَاتِكَ هَؤُلَاءِ فَأَعَادَهُنَّ عَلَيْهِ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم ثَلَاثَ مَرَّاتٍ. فَقَالَ: لَقَدْ سَمِعْتُ قَوْلَ الْكَهَنَةِ وَقَوْلَ السَّحَرَةِ وَقَوْلَ الشُّعَرَاءِ فَمَا سَمِعْتُ مِثْلَ كَلِمَاتِكَ هَؤُلَاءِ. وَلَقَدْ بَلَغْنَ قَامُوْسَ الْبَحْرِ هَاتِ يَدَكَ أُبَايِعْكَ عَلَى الْإِسْلَامِ. قَالَ: فَبَايَعَهُ. رَوَاهُ مُسْلِمٌ .

وَفِيْ بَعْضِ نُسَخِ "الْمَصَابِيْحِ": بَلَغْنَا نَاعُوْسَ الْبَحْرِوَذُكِرَ حَدِيْثَا أَبِيْ هُرَيْرَةَ وَجَابِرِ بْنِ سَمُرَةَ "يُهْلَكُ كِسْرَى" وَالْآخَرُ"لَيَفْتَحَنَّ عِصَابَةٌ" فِيْ بَابِ "الْمَلَاحِمِ".

5860. (9) [3/1631-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: 'దిమాద్ అనే వ్యక్తి మక్కహ్ వచ్చాడు. అతడు అ'జ్‌ది షనూఅ' తెగకు చెందిన వాడు. అతడు జిన్నాతుల విషయంలో మంత్రించే వాడు. మక్కహ్ ముకర్రమహ్ కు చెందిన అల్లరి మూకల ద్వారా ము'హమ్మద్ పిచ్చివాడై పోయాడని విన్నాడు. అది విని, 'ఆ వ్యక్తిని చూస్తే బాగుండు, నా వల్ల అల్లాహ్(త) అతనికి ఆరోగ్యం ప్రసాదించ వచ్చు,' అని అన్నాడు. ఇబ్నె 'అబ్బాస్(ర) కథనం: ఆతరువాత 'దిమాద్ ప్రవక్త (స)ను కలిసాడు. ఇంకా, 'ఓ ము'హమ్మద్! నేను మంత్రాల ద్వారా మానసిక రోగాలను నయంచేస్తాను, నేను మీకు చికిత్స చేయనా, మంత్రించనా?' అని అన్నాడు. దానికి ప్రవక్త (స) "స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే, మేము ఆయన్నే స్తుతిస్తున్నాము, ఇంకా ఆయన్నే సహాయం కొరకు అర్థిస్తున్నాం. ఆయన సన్మార్గం చూపినవారు మార్గ భ్రష్టత్వానికి గురికారు. ఆయన మార్గభ్రష్టత్వానికి గురిచేసిన వారికి ఎవ్వరూ సన్మార్గం చూపలేరు." ఇంకా, "నేను అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని, సాక్ష్యం ఇస్తున్నాను. ఇంకా నేను ము'హమ్మద్ (స) అల్లాహ్ దాసులు మరియు ఆయన ప్రవక్త అని సాక్ష్యం ఇస్తున్నాను." అని అన్నారు. అది విన్న 'దిమాద్

మీరు మళ్ళీ ఆ ఆయతులు చదవండి అన్నాడు. ప్రవక్త (స) మూడుసార్లు పలికారు. ఆ తరువాత 'దిమాద్, "నేను జ్యోతిష్కులు, మాంత్రికులు మరియు కవుల వచనాలు విన్నాను. కాని తమరు పలికినట్టి వచనాలు ఈనాటి వరకు ఎక్కడా వినలేదు. నిస్సందేహంగా ఇవి చాలా ప్రభావవంత మైన వచనాలు. ఏది మీ చేయి చాచండి! నేను మీ చేతిపై ఇస్లామ్ స్వీకరిస్తాను," అని ఇస్లామ్ స్వీకరించాడు.(ముస్లిమ్)

మసాబీహ్‌కు చెందిన కొన్ని ప్రతుల్లో ఖామూస్‌కు బదులు నామూస్ ఉంది. ఇంకా అబూహురైర మరియు జాబిర్ బిన్ సమురహ్‌ల ఉల్లేఖనంలోని, ఒక ఉల్లేఖనంలో, "కిస్రా నాశనం అవుగాక," మరో ఉల్లేఖనంలో "ఒక బృందం జయిస్తుంది" అని ఉంది.

وَهَذَا الْبَابُ خَالٍ عَنِ الْفَصْلِ الثَّانِيْ.

ఇందులో రెండవ విభాగం లేదు

## اَلْفَصْلُ الثَّالِثُ మూడవ విభాగం

٥٨٦١ - [ ١٠ ] ( مُتَّفَقٌ عَلَيْهِ ) (١٦٣٢/٣)

عَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: حَدَّثَنِيْ أَبُوْ سُفْيَانَ بْنُ حَرْبٍ مِنْ فِيْهِ إِلى فِيَّ قَالَ: اِنْطَلَقْتُ فِي الْمُدَّةِ الَّتِيْ كَانَتْ بَيْنِيْ وَبَيْنَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. قَالَ: فَبَيْنَا أَنَا بِالشَّامِ إِذْ جِيْءَ بِكِتَابِ النَّبِيِّ صلى الله عليه وسلم إِلى هِرَقْلِ. قَالَ: وَكَانَ دِحْيَةُ الْكَلْبِيُّ جَاءَ بِهِ فَدَفَعَهُ إِلى عَظِيْمِ بُصْرَى فَدَفَعَهُ عَظِيْمُ بُصْرَى إِلى هِرَقْلِ. فَقَالَ هِرَقْلُ: هَلْ هُنَا أَحَدٌ مِنْ قَوْمِ هَذَا الرَّجُلِ الَّذِيْ يَزْعَمُ أَنَّهُ نَبِيٌّ؟ قَالُوْا: نَعَمْ فَدُعِيْتُ فِيْ نَفَرٍ مِنْ قُرَيْشٍ فَدَخَلْنَا عَلَى هِرَقْلَ فَأَجْلَسَنَا بَيْنَ يَدَيْهِ. فَقَالَ: أَيُّكُمْ أَقْرَبُ نَسَبًا مِنْ هَذَا الرَّجُلِ الَّذِيْ يَزْعَمُ أَنَّهُ نَبِيٌّ؟ قَالَ أَبُوْ سُفْيَانُ: فَقُلْتُ: أَنَا فَأَجْلَسُوْنِيْ بَيْنَ يَدَيْهِ وَأَجْلَسُوْا أَصْحَابِيْ خَلْفِيْ. ثُمَّ دَعَا بِتَرْجُمَانِهِ فَقَالَ: قُلْ لَهُمْ: إِنِّيْ سَائِلٌ هَذَا عَنْ هَذَا الرَّجُلِ الَّذِيْ يَزْعُمُ أَنَّهُ نَبِيٌّ فَإِنْ كَذَبَنِيْ فَكَذِّبُوْهُ. قَالَ أَبُوْ سُفْيَانَ: وَأَيْمُ اللهِ لَوْلَا مَخَافَةُ أَنْ يُؤْثَرَ عَلَيَّ الْكَذِبُ لَكَذَبْتُهُ. ثُمَّ قَالَ لِتَرْجُمَانِهِ: سَلْهُ كَيْفَ حَسَبُهُ فِيْكُمْ؟ قَالَ: قُلْتُ: هُوَ فِيْنَا ذُوْ حَسَبٍ. قَالَ: فَهَلْ كَانَ مِنْ آبَائِهِ مِنْ مَلِكٍ؟ قُلْتُ: لَا. قَالَ: فَهَلْ كُنْتُمْ تَتَّهِمُوْنَهُ بِالْكَذِبِ قَبْلَ أَنْ يَقُوْلَ مَا قَالَ؟ قُلْتُ: لَا. قَالَ: وَمَنْ يَتَّبِعُهُ؟ أَشْرَافُ النَّاسِ أَمْ ضُعَفَاؤُهُمْ؟ قَالَ: قُلْتُ: بَلْ ضُعَفَاؤُهُمْ. قَالَ: أَيَزِيْدُوْنَ أَمْ يَنْقُصُوْنَ؟ قُلْتُ: لَا بَلْ يَزِيْدُوْنَ. قَالَ: هَلْ يَرْتَدُّ أَحَدٌ مِنْهُمْ عَنْ دِيْنِهِ بَعْدَ أَنْ يَدْخُلَ فِيْهِ سَخْطَةً لَهُ؟ قَالَ: قُلْتُ: لَا. قَالَ: فَهَلْ قَاتَلْتُمُوْهُ؟ قُلْتُ: نَعَمْ. قَالَ: فَكَيْفَ كَانَ قِتَالُكُمْ إِيَّاهُ؟ قَالَ: قُلْتُ: يَكُوْنُ الْحَرْبُ بَيْنَنَا وَبَيْنَهُ سِجَالًا يُصِيْبُ مِنَّا وَنُصِيْبُ مِنْهُ. قَالَ: فَهَلْ يَغْدِرُ؟ قُلْتُ: لَا وَنَحْنُ مِنْهُ فِيْ هَذِهِ الْمُدَّةِ لَا نَدْرِيْ مَا هُوَ صَانِعٌ فِيْهَا؟ قَالَ: وَاللهِ مَا أَمْكَنَنِيْ مِنْ كَلِمَةٍ أَدْخُلُ فِيْهَا شَيْئًا غَيْرَ هَذِهِ. قَالَ: فَهَلْ قَالَ هَذَا الْقَوْلَ أَحَدٌ قَبْلَهُ؟ قُلْتُ: لَا. ثُمَّ قَالَ لِتَرْجُمَانِهِ: قُلْ لَهُ: إِنِّيْ سَأَلْتُكَ عَنْ حَسَبِهِ فِيْكُمْ فَزَعَمْتَ أَنَّهُ فِيْكُمْ ذُوْ حَسَبٍ وَكَذَلِكَ الرُّسُلُ تُبْعَثُ فِيْ أَحْسَابِ قَوْمِهَا. وَسَأَلْتُكَ هَلْ كَانَ فِيْ آبَائِهِ مَلِكٌ؟ فَزَعَمْتَ أَنْ لَا فَقُلْتُ: لَوْ كَانَ مِنْ آبَائِهِ مَلِكٌ. قُلْتُ: رَجُلٌ يَطْلُبُ مُلْكَ آبَائِهِ. وَسَأَلْتُكَ عَنْ أَتْبَاعِهِ أَضُعَفَاؤُهُمْ أَمْ أَشْرَافُهُمْ؟ فَقُلْتَ: بَلْ ضُعَفَاؤُهُمْ وَهُمْ أَتْبَاعُ الرُّسُلِ. وَسَأَلْتُكَ: هَلْ كُنْتُمْ تَتَّهِمُوْنَهُ بِالْكَذِبِ قَبْلَ أَنْ يَقُوْلَ مَا قَالَ؟ فَزَعَمْتَ أَنْ لَا فَعَرَفْتُ أَنَّهُ لَمْ يَكُنْ لِيَدَعِ الْكَذِبَ عَلَى النَّاسِ ثُمَّ يَذْهَبَ فَيَكْذِبَ عَلَى اللهِ. وَسَأَلْتُكَ: هَلْ يَرْتَدُّ أَحَدٌ مِنْهُمْ عَنْ دِيْنِهِ بَعْدَ أَنْ يَدْخُلَ فِيْهِ سَخْطَةً لَهُ؟ فَزَعَمْتَ أَنْ لَا وَكَذَلِكَ الْإِيْمَانُ إِذَا خَالَطَ بَشَاشَتُهُ الْقُلُوْبَ. وَسَأَلْتُكَ هَلْ يَزِيْدُوْنَ أَمْ يَنْقُصُوْنَ؟ فَزَعَمْتَ أَنَّهُمْ يَزِيْدُوْنَ وَكَذَلِكَ الْإِيْمَانِ حَتَّى يَتِمَّ وَسَأَلْتُكَ هَلْ قَاتَلْتُمُوْهُ؟ فَزَعَمْتَ أَنَّكُمْ قَاتَلْتُمُوْهُ فَتَكُوْنُ الْحَرْبُ بَيْنَكُمْ وَبَيْنَهُ سِجَالًا يَنَالُ مِنْكُمْ وَتَنَالُوْنَ مِنْهُ وَكَذَلِكَ الرُّسُلُ تُبْتَلِي ثُمَّ تَكُوْنُ لَهَا الْعَاقِبَةُ. وَسَأَلْتُكَ هَلْ يَغْدِرُ فَزَعَمْتَ أَنَّهُ لَا يَغْدِرُ وَكَذَلِكَ الرُّسُلُ لَا تَغْدِرُ وَسَأَلْتُكَ هَلْ قَالَ هَذَا الْقَوْلَ أَحَدٌ قَبْلَهُ؟ فَزَعَمْتَ أَنْ لَا فَقُلْتُ: لَوْ كَانَ قَالَ هَذَا الْقَوْلَ أَحَدٌ قَبْلَهُ قُلْتُ: رَجُلٌ أَئْتَمَّ بِقَوْلٍ قِيْلَ قَبْلَهُ. قَالَ: ثُمَّ قَالَ: بِمَا يَأْمُرُكُمْ؟ قُلْنَا: يَأْمُرُنَا بِالصَّلَاةِ وَالزَّكَاةِ وَالصِّلَةِ وَالْعَفَافِ. قَالَ: إِنْ يَكُ مَا تَقُوْلُ حَقًّا فَإِنَّهُ نَبِيٌّ وَقَدْ كُنْتُ أَعْلَمُ أَنَّهُ خَارِجٌ وَلَمْ أَكُنْ أَظُنُّهُ مِنْكُمْ وَلَوْ أَنِّيْ أَعْلَمُ أَنِّيْ أَخْلُصُ إِلَيْهِ لَأَحْبَبْتُ لِقَاءَهُ وَلَوْ كُنْتُ عِنْدَهُ لَغَسَلْتُ عَنْ قَدَمَيْهِ وَلَيَبْلُغَنَّ مُلْكُهُ مَا تَحْتَ قَدَمَيَّ. ثُمَّ دَعَا بِكِتَابِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم فَقَرَأَهُ. مُتَّفَقٌ عَلَيْهِ. وَقَدْ سَبَقَ تَمَامُ الْحَدِيْثِ فِيْ "بَابِ الْكِتَابِ إِلَى الْكُفَّارِ".

5861. (10) [3/1632-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: అబూ సుఫియాన్ బిన్ 'హర్బ్ స్వయంగా తన నోటితో నాకు చేసిన కథనం: నాకు ప్రవక్త (స)కు మధ్య జరిగిన హుదైబియ ఒప్పం దం కాలంలో నేను సిరియా వెళ్ళి అక్కడ ఉన్నాను. అప్పుడు ప్రవక్త (స) ఉత్తరం హిరాకల్ రాజు వద్దకు చేరింది. ఆ ఉత్తరాన్ని ది'హియహ్ కల్బీ తీసుకు వచ్చారు. అతడు బ'స్రా గవర్నర్ వద్దకు తీసుకొని వచ్చారు. బ'స్రా పాలకుడు ఆ ఉత్తరాన్ని హిరాకల్ వద్దకు పంపారు. అప్పుడు ఆ రాజు, "తన్ను తాను ప్రవక్త చెప్పుకునే ఈ వ్యక్తి జాతికి చెందిన వారెవరైనా ఉన్నారా?" అని అడి గారు. సభా సేవకులు 'ఉన్నారు,'

అని అన్నారు. నన్ను ఖురైషుల బృందంతో పాటు పిలవటం జరిగింది. మేము ఆ రాజు వద్దకు చేరగానే మమ్మల్ని ఆయన ముందు కూర్చో బెట్టటం జరిగింది. అన్నిటికంటే ముందు హిరాకల్, 'నేను ప్రవక్త నని, చెప్పిన ఆ వ్యక్తికి మీలో దగ్గరి బంధువు లెవరు?' అని అడిగాడు. దానికి 'నేను,' అని అన్నాను. ఆ తరు వాత నన్ను హిరాకల్ ముందు కూర్చోబెట్టటం జరి గింది. మా బృందాన్ని నా వెనుక కూర్చో బెట్టటం జరిగింది.

ఆ తర్వాత హిరాకల్ తన అనువాదరకునితో నువ్వు ఇతని మిత్రులతో నేనితన్ని అతని గురించి అడుగుతాను, ఒకవేళ ఇతడు ఏదైనా తప్పు చెబితే, మీరు వెంటనే ఖండించి సత్యం తెలియపరచాలని చెప్పమని చెప్పాడు. ఒకవేళ నన్ను అబద్ధాల కోరుగా ప్రచారం చేయడం జరుగుతుందనే భయం నాకు లేకుంటే నిస్సందేహంగా అతని ముందు అబద్ధాలు చెప్పే వాడిని. ఆ తరువాత హిరాకల్ తన అనువాద కునితో, 'అబూ సుఫియాన్‌ను ఆ వ్యక్తి వంశం గురించి అడుగు' అని అన్నాడు. దానికి నేను, 'అతడు ఉన్నత వంశానికి చెందిన వాడు,' అని అన్నాను.

ఆ తరువాత హిరాకల్, 'అతని తండ్రి తాతల్లో ఎవ రైనా రాజులు ఉన్నారా?' అని అడిగాడు. దానికి నేను 'లేదు,' అని అన్నాను. ఆ తరువాత ఆ రాజు, 'ఇంతకు ముందు అతడు ఏదైనా అబద్ధం పలికి ఉన్నాడా? ' అని అడిగాడు. దానికి నేను 'లేదు' అని అన్నాను. ఆ తరు వాత ఆ రాజు, 'అతన్ని అనుస రిస్తున్నది గొప్పవారా లేక బలహీనులా? ' అని అడిగాడు. దానికి, 'అతన్ని బలహీనులే అనుసరిస్తున్నారు,' అని అన్నాను. మళ్ళీ ఆ మహారాజు, 'అతని అనుచరుల సంఖ్య అధికం అవు తుందా లేక తగ్గుతుందా?' అని అడిగాడు. దానికి నేను, 'అధికం అవుతుందని' అన్నాను. మళ్ళీ రాజు, 'ఆ ధర్మాన్ని అనుసరించే వారెవరైనా విసుగుచెంది దాన్ని త్యజిస్తున్నారా?' అని అడిగాడు. దానికి నేను 'లేదు,' అని అన్నాను. మళ్ళీ ఆ రాజు, 'మీకు ఆయ నకూ వివాదం జరిగిందా?' అని అన్నాడు. 'అవును, జరిగిందని,' అన్నాను. మళ్ళీ రాజు, 'మీకూ వారికి జరిగిన వివాదం ఎలా ఉంది?' అని అడిగాడు. దానికి నేను, 'ఒక్కోసారి వాళ్ళు ఒక్కోసారి మేము గెలిచాము.' మళ్ళీ ఆ రాజు, 'అతడు వాగ్దాన భంగం చేస్తాడా?' అని అడిగాడు. దానికి నేను, 'లేదు, కాని మాకు ఈ హుదైబియా ఒప్పందం కాలంలో ఏమి చేస్తాడు అని భయంగా ఉంది,' అని అన్నాను. నేను ఈ వాక్యం తప్ప మరే అసత్యాన్ని కలప లేక పోయాను. మళ్ళీ ఆ రాజు, 'ఇంతకు ముందు కూడా ఎవరైనా ఈ విధంగా అన్నారా?' అని అడిగాడు. దానికి నేను, 'లేదు,' అని అన్నాను.

ఆ తరువాత హిరాకల్ తన అనువాదకుణ్ణి, "నేను నిన్ను అతని వంశం గురించి అడిగాను. నువ్వు 'అతడు ఉన్నత వంశానికి చెందినవాడని' అన్నావు. వాస్తవంగా ప్రవక్తలు ఉన్నత వంశానికి చెందినవారై ఉంటారు. ఆ తరువాత 'అతని తండ్రి తాతల్లో ఎవరైనా రాజులు ఉండేవారా?' అంటే 'లేదు' అన్నావు. ఒకవేళ ఉంటే మళ్ళీ రాజరికాన్ని కోరుతూ ఇలా చేసాడని అనవచ్చు. మళ్ళీ నేను నిన్ను 'అతన్ని అనుస రిస్తున్నది గొప్ప వారా లేక బలహీనులా?' అంటే నువ్వు 'బలహీనులు' అని అన్నావు. వాస్తవం కూడా ఇదే, బలహీనులే ప్రవక్తలను అనుసరిస్తారు. ఇంకా నేను 'అతను అబద్ధాలు పలుకుతాడా?' అంటే 'లేదు' అన్నావు. అతడు ప్రజలపై అబద్ధం పలకనప్పుడు అల్లాహ్‌పై ఎలా అబద్ధం పలుకుతాడు. ఇంకా నేను నిన్ను 'అతని ధర్మాన్ని అనుసరించి విసుగుచెంది త్యజిస్తున్నారా?' అంటే, నువ్వు 'లేదు' అన్నావు. వాస్తవం కూడా ఇదే. విశ్వాసం హృదయాల్లో చోటు చేసుకుంటే, అది తొలగదు. నేను నిన్ను అతని అనుచరుల సంఖ్య పెరుగు తుందా? లేక తగ్గుతుందా?' అంటే 'పెరుగుతుంది' అని అన్నావు. వాస్తవంగా విశ్వాసం పరిస్థితి కూడా ఇలాగే ఉంటుంది. ఇంకా నేను నిన్ను 'అతనితో యుద్ధం జరిగిందా?' అంటే 'జరిగిందని ఒక్కోసారి అతడు ఒక్కోసారి మేము గెలుస్తున్నామని' అన్నావు. ఈ విధంగానే ప్రవక్తలను పరీక్షించడం జరుగుతుంది. ఆ తరువాత మంచి జరుగుతుంది. ఇంకా నేను నిన్ను 'అతడు వాగ్దాన భంగం చేస్తాడా?' అంటే, నువ్వు 'లేదు' అని అన్నావు. ప్రవక్తలు కూడా వాగ్దాన భంగం చేయరు. ఇంకా నేను నిన్ను 'మీ జాతిలో ఇంతకు ముందు ఎవరైనా ఇలా ప్రవక్తనని వాదించారా?' అంటే 'లేదు' అని అన్నావు. 'అలా ఎవరైనా చేసి ఉంటే, అతన్ని అనుసరిస్తూ ఇతను

కూడా నేను ప్రవక్తనని వాదిస్తున్నాడని' " అనుకోవచ్చు అని అన్నాడు. ఆ తరువాత ఆ రాజు అబూ సుఫియాన్‌ను 'అతడు ఏ విషయాల గురించి ఆదేశిస్తున్నాడు' అని అడిగాడు. దానికి నేను, 'అతడు మమ్మల్ని నమా'జ్, 'జకాత్, బంధువుల హక్కు, సత్య సంధతల గురించి ఆదేశిస్తున్నాడని' అన్నాను. అప్పుడు ఆ రాజు 'ఒకవేళ నీ మాటలు నిజమైతే అతడు నిస్సందేహంగా ప్రవక్తే. చివరి కాలంలో ఒక ప్రవక్త ప్రభవిస్తాడని నాకు ముందే తెలుసు, కాని ఆ ప్రవక్త మీ జాతిలో ప్రభవిస్తాడని నాకు తెలియదు. ఒకవేళ నేను అతని వద్దకు వెళ్ళగలిగితే, అతన్ని కలవటం నాకెంతో ప్రియమైనదిగా ఉంటుంది. ఒకవేళ నేను అతని దగ్గర ఉంటే, అతని పాదాలు కడుగుతాను. నిస్సందేహంగా అతని అధికారం నా పాదాల వరకు చేరుతుంది,' అని పలికి ప్రవక్త (స) ఉత్తరం తెప్పించి చదివాడు. (బు'ఖారీ, ముస్లిమ్)

దీన్ని ఇంతకు ముందు కూడా "అల్ కితాబు ఇలల్ కుఫ్ఫార్" లో ప్రస్తావించటం జరిగింది.

=====

## ٦ - بَابُ فِي الْمِعْرَاجِ
## 6. మె'అరాజ్

ఇక్కడ ఒక విషయాన్ని గురించి వివరించడం తప్పనిసరిగా భావించడం జరిగింది. అదేమిటంటే, ఆ రాత్రి ప్రవక్త (స) బైతుల్లాహ్ నుండి మస్జిదె అఖ్'సా వరకు చేసిన ప్రయాణాన్ని 'ఇస్రా' అంటారు. ఇంకా మస్జిదె అఖ్'సా నుండి ఆకాశం వైపునకు చేసిన ప్రయాణాన్ని మే'అరాజ్ అంటారు.

ప్రవక్త (స)కుమే'అరాజ్ జరిగింది. అది కలా,నిజమా? ఈ సంఘటన ఒకసారి జరిగిందా? లేక అనేకసార్లు జరిగిందా అనే విషయాన్ని గురించి పండితుల మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నాయి. కాని వాస్తవం ఏమిటంటే, మే'అరాజ్ సంఘటన ఒకసారి జరిగింది. నిజంగానే అంటే ఆత్మ, శరీరం రెంటితోనూ ప్రవక్త (స) ముందు క'అబతుల్లాహ్ నుండి మస్జిదె అ'ఖ్సా వరకు, ఆ తరువాత మస్జిదె అఖ్'సా నుండి ఆకాశంలో ఉన్న అల్లాహ్ (త) కోరిన ప్రదేశాల వరకు ప్రయాణం చేసారు. ప్రామాణిక 'హదీసు'ల ద్వారా దీన్నే నిరూపించడం జరిగింది. ఈ విషయంలో ప్రవక్త (స) ప్రవచ నాలు, అనుచరుల ఉల్లేఖనాలు అనేకం ఉన్నాయి. ఇందులో ఎటువంటి అనుమానానికి తావులేదు.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٥٨٦٢ - [ ١ ] ؟ (١٦٣٥/٣)

عَنْ قَتَادَةَ عَنْ أَنَسِ بْنِ مَالِكٍ عَنْ مَالِكِ بْنِ صَعْصَعَةَ أَنَّ نَبِيَّ اللهِ صلى الله عليه وسلم حَدَّثَهُمْ لَيْلَةَ أُسْرِيَ بِهِ: "بَيْنَمَا أَنَا فِي الْحَطِيْمِ - وَرُبَمَا قَالَ فِي الْحِجْرِ- مُضْطَجِعًا إِذْ أَتَانِيْ آتٍ فَشَقَّ مَا بَيْنَ هَذِهِ إِلَى هَذِهِ. "يَعْنِيْ مِنْ ثُغْرَةِ نَحْرِهِ إِلى شِعْرَتِهِ". فَاسْتَخْرَجَ قَلْبِيْ ثُمَّ أُتِيْتُ بِطَسْتٍ مِنْ ذَهَبٍ مَمْلُوْءٍ إِيْمَانًا فَغُسِلَ قَلْبِيْ ثُمَّ حُشِيَ ثُمَّ أُعِيْدَ". وَفِيْ رِوَايَةٍ: "ثُمَّ غُسِلَ الْبَطْنُ بِمَاءِ زَمْزَمَ ثُمَّ مُلِئَ إِيْمَانًا وَحِكْمَةً ثُمَّ أُتِيْتُ بِدَابَّةٍ دُوْنَ الْبَغْلِ وَفَوْقَ الْحِمَارِ أَبْيَضَ يُقَالُ لَهُ: الْبُرَاقُ يَضَعُ خُطْوَهُ عِنْدَ أَقْصَى طَرْفِهِ فَحُمِلْتُ عَلَيْهِ فَانْطَلَقَ بِيْ جِبْرِيْلُ حَتّى أَتَى السَّمَاءَ الدُّنْيَا فَاسْتَفْتَحَ قِيْلَ: مَنْ هَذَا؟ قَالَ: جِبْرِيْلُ. قِيْلَ: وَمَنْ مَعَكَ؟ قَالَ: مُحَمَّدٌ. قِيْلَ وَقَدْ أَرْسَلَ إِلَيْهِ. قَالَ: نَعَمْ. قِيْلَ: مَرْحَبًا بِهِ فَنِعْمَ الْمَجِيْءُ جَاءَ فَفُتِحَ. فَلَمَّا خَلَصْتُ فَإِذَا فِيْهَا آدَمُ. فَقَالَ: هَذَا أَبُوْكَ آدَمُ فَسَلِّمْ عَلَيْهِ. فَسَلَّمْتُ عَلَيْهِ. فَرَدَّ السَّلَامَ. ثُمَّ قَالَ: مَرْحَبًا بِالْإِبْنِ الصَّالِحِ وَالنَّبِيِّ الصَّالِحِ. ثُمَّ صَعِدَ بِيْ حَتّى السَّمَاءَ الثَّانِيَةَ. فَاسْتَفْتَحَ قِيْلَ: مَنْ هَذَا؟ قَالَ: جِبْرِيْلُ. قِيْلَ: وَمَنْ مَعَكَ؟ قَالَ: مُحَمَّدٌ. قِيْلَ: وَقَدْ أُرْسِلَ إِلَيْهِ؟ قَالَ: نَعَمْ. قِيْلَ: مَرْحَبًا بِهِ فَنِعْمَ الْمَجِيْءَ. جَاءَ فَفُتِحَ. فَلَمَّا خَلَصْتُ إِذَا يَحْيَى وَعِيْسَى وَهُمَا ابْنَا خَالَةٍ. قَالَ: هَذَا يَحْيَى وَهَذَا عِيْسَى فَسَلِّمْ عَلَيْهِمَا. فَسَلَّمْتُ فَرَدَّا. ثُمَّ قَالَا: مَرْحَبًا بِالْأَخِ الصَّالِحِ وَالنَّبِيِّ الصَّالِحِ. ثُمَّ صَعِدَ بِيْ إِلى السَّمَاءِ الثَّالِثَةِ فَاسْتَفْتَحَ قِيْلَ: مَنْ هَذَا؟ قَالَ: جِبْرِيْلُ. قِيْلَ: وَمَنْ مَعَكَ؟ قَالَ: مُحَمَّدٌ. قِيْلَ: وَقَدْ أَرْسَلَ إِلَيْهِ؟ قَالَ: نَعَمْ. قِيْلَ: مَرْحَبًا بِهِ فَنِعْمَ الْمَجِيْءَ جَاءَ فَفُتِحَ. فَلَمَّا خَلَصْتُ إِذَا يُوْسُفُ قَالَ: هَذَا يُوْسُفُ فَسَلِّمْ عَلَيْهِ فَسَلَّمْتُ عَلَيْهِ فَرَدَّ. ثُمَّ قَالَ: مَرْحَبًا بِالْأَخِ الصَّالِحِ وَالنَّبِي الصَّالِحِ. ثُمَّ صَعِدَ بِيْ حَتّى أَتَى السَّمَاءَ الرَّابِعَةَ فَاسْتَفْتَحَ قِيْلَ: مَنْ هَذَا؟ قَالَ: جِبْرِيْلُ. قِيْلَ: وَمَنْ مَعَكَ؟ قَالَ: مُحَمَّدٌ. قِيْلَ: وَقَدْ أَرْسَلَ إِلَيْهِ؟ قَالَ: نَعَمْ. قِيْلَ: مَرْحَبًا بِهِ فَنِعْمَ الْمَجِيْءَ. جَاءَ فَفُتِحَ فَلَمَّا خَلَصْتُ فَإِذَا إِدْرِيْسُ فَقَالَ: هَذَا إِدْرِيْسُ فَسَلِّمْ عَلَيْهِ فَسَلَّمْتُ عَلَيْهِ فَرَدَّ. ثُمَّ قَالَ: مَرْحَبًا بِالْأَخِ الصَّالِحِ وَالنَّبِيِّ الصَّالِحِ ثُمَّ صَعِدَ بِيْ حَتَّى أَتَى السَّمَاءَ الْخَامِسَةَ فَاسْتَفْتَحَ قِيْلَ: مَنْ هَذَا؟ قَالَ: جِبْرِيْلُ. قِيْلَ: وَمَنْ مَعَكَ؟ قَالَ: مُحَمَّدٌ. قِيْلَ: وَقَدْ أَرْسَلَ إِلَيْهِ؟ قَالَ: نَعَمْ. قِيْلَ: مَرْحَبَا بِهِ فَنِعْمَ الْمَجِيْءَ جَاءَ. فَفُتِحَ. فَلَمَّا خَلَصْتُ فَإِذَا هَارُوْنُ قَالَ: هَذَا هَارُوْنُ فَسَلِّمْ عَلَيْهِ فَسَلَّمْتُ عَلَيْهِ فَرَدَّ ثُمَّ قَالَ: مَرْحَبًا بِالْأَخِ الصَّالِحِ وَالنَّبِيِّ الصَّالِحِ. ثُمَّ صَعِدَ بِيْ إِلَى السَّمَاءِ السَّادِسَةِ فَاسْتَفْتَحَ قِيْلَ: مَنْ هَذَا؟ قَالَ: جِبْرِيْلُ. قِيْلَ: وَمَنْ مَعَكَ؟ قَالَ: مُحَمَّدٌ. قِيْلَ: وَهَلْ